క్లుప్తంగా

కాశీవిశ్వనాథుడికి అన్నాభిషేకం



అన్నాభిషేకం చేసిన దృశ్యం

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని సంజీవనగర్ రామాలయంలో వెలసిన శ్రీ కాశీవిశ్వనాథుడికి కార్తీక మాసం గురువారం స్వామి వారి జన్మనక్షత్రమైన ఆరుద్ర రోజున అన్నాభిషేకం శ్రీభగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితుడు యాదవల్లి కార్తీకేయశర్మ ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అన్నాభిషేకాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. సూరయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను ప్రోత్సహించండి

ఉయ్యాలవాడ : జగనన్న కాలనీ, కుడా కింద ఎంపికై సొంత స్థలాల్లో గృహ నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులు నిర్మాణాలు వేగంగా పూర్తి చేసేలా ప్రోత్సహించాలని ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ ఏఈ నరసింహరావు అధ్యక్షతన మెగా కాంపిటేషన్ కార్యక్రమంపై ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఈ ఏడాది డిసెంబర్, వచ్చే ఏడాది జనవరి 31లోగా మండలంలో 103 గృహాలను పూర్తి స్థాయిలోనిర్మాణాలు పూర్తయ్యేలా లక్ష్యం నిర్దేశించిందన్నారు. హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ షాదిక్‌బాషా పాల్గొన్నారు.

తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలి

ఉయ్యాలవాడ : సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 17వ విడత చేపట్టనున్న సోషియల్ ఆడిట్ పనులపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కింద ఏప్రిల్ 2022 నుంచి మార్చి 2023 వరకు చేపట్టిన పనుల నాణ్యత, సంక్షేమ పథకాల అమలుపై నివేదికలు సమర్పించాలని డీఆర్పీలు, కమిటీలకు సూచించారు. ఎస్సార్పీ కన్నారెడ్డి, ఏపీఓ రవి ప్రకాష్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు రామకృష్ణారెడ్డి, ఫణీకృష్ణ పాల్గొన్నారు.

అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి జైలు శిక్ష

నంద్యాల(వ్యవసాయం): మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రామిరెడ్డిగారి రాంభూపాల్‌రెడ్డి జైలు శిక్ష విధించారని పోలీసు సిబ్బంది గురువారం తెలిపారు. సాయిబాబానగర్‌లోని పక్కీర్‌పేటలో మాదిగ ఏసురాజు మద్యం సేవించి దారిన వెళ్తున్న మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తుండటంతో స్థానికులు టూటౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా జడ్జి 15 రోజుల జైలు శిక్షను ఖరారు చేశారని చెప్పారు.

కళాశాలను సీజ్ చేయాలి

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని నలంద జూనియర్ కళాశాలను సీజ్ చేసేంత వరకు ఆందోళనలు కొనసాగిస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు తెలిపారు. గురువారం పద్మావతినగర్ ఆర్చ్ వద్ద ఇంటర్మీడియెట్ అధికారుల దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు రాజునాయుడు, రఫీ, ఎర్రిస్వామి, రాంబాబు పాల్గొన్నారు. అలాగే డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియెట్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ పోలయ్యకు వినతి పత్రం అందజేశారు.

తుపాన్‌పై అప్రమత్తంగా ఉండండి

శిరివెళ్ల: ఈ నెల 4,5 తుఫాన్ ప్రభావం ఉంటుందనే వార్తల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏఓ సుధాకర్ గురువారం కోరారు. వరి, మిరప, మొక్కజొన్న రైతులు పంట చేతి కొచ్చే దశ ఉంటే కోతలు పూర్తి చేసుకోవాలని సూచించారు. కోసిన వారు తమ పంటలను తడిసిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరిన ధాన్యాన్ని గోదాములకు తరలించాలని చెప్పారు.

బిషప్ సేవలు మరువలేనివి

నంద్యాల(న్యూటౌన్): నంద్యాల డయాసిస్ బిషప్ పుష్పలలితమ్మ సేవలు మరువలేనివని నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ కొనియాడారు. గురువారం పట్టణంలోని ఎస్పీజీ మైదానంలో బిషప్ పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే ఆర్థర్‌తో పాటు నంద్యాల డయాసిస్ ఇన్‌చార్జ్ బిషప్ ఐజక్ వరప్రసాద్ పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆమెను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పాస్టరేట్-1 సెక్రటరీ ప్రభుదాసు, ట్రెజరర్ స్టీఫెన్, డీనరీ చైర్మన్ జోసెఫ్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆమెకు రూ.లక్ష బహుమతిగా అందజేశారు. పాస్టరేట్-2 డీనరీ చైర్మన్ ఇమ్మానియేల్‌బాబు, సామేల్ రత్నరాజు గురువులు జోయెల్, విజయకుమార్, సెక్రటరీ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

సామాజిక చైతన్యమూర్తి గురజాడ

నంద్యాల(వ్యవసాయం): ప్రజల భాషలోనే సాహిత్యాన్ని అందించిన సామాజిక విప్లవ మూర్తి గురజాడ అప్పారావు అని సాహితీ స్రవంతి అధ్యక్షుడు శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. పద్మావతినగర్‌లోని శ్రీ పింగళి సూరన స్మారక శాఖా గ్రంథాలయంలో గురువారం రాత్రి గురజాడ 108వ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. సాహితీవేత్తలు నీలం వెంకటేశ్వర్లు, ప్రసాద్, నరేంద్ర, మహబూబ్‌బాషా, నీలకంఠమాచారి, గ్రంథాలయ ఇన్‌చార్జ్ శ్రీధర్ పాల్గొన్నారు.



నంద్యాల 9వ వార్డు నడిగడ్డలో మాట్లాడుతున్న కౌన్సిలర్ నాగమ్మ



31వ వార్డులో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం



పోలూరులో బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



శ్రీరంగాపురంలో జగనన్న పాలన గురించి వివరిస్తున్న నాయకులు

సంక్షేమ సారథికి అండగా నిలుద్దాం

శిరివెళ్ల: ప్రజా సంక్షేమానికి పాటు పడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి పట్టం కడదామని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం కోటపాడులో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రధాన కూడలిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు జరిగిన సభలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రామ సచివాలయ పరిధిలోని కోటపాడు, కామినేనిపల్లె, వీరారెడ్డిపల్లె గ్రామాల్లో నాలుగున్నర ఏళ్లలో సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం రూ.42 కోట్ల ఖర్చు చేసిందన్నారు. తాజాగా ఇంటింటికీ కుళాయి కింద గ్రామానికి రూ.1.02 కోట్ల మంజూరయ్యాయన్నారు. సర్పంచు దూదేకుల ఉశేనిబీ, ఆర్యవైశ్య సంఘం మండల నాయకుడు వంకదార సుబ్బసత్యనారాయణశ్రేష్టి, మండల ఉపాధ్యక్షుడు కేడెం సాలరాజు, ఉప సర్పంచు గురిజాల లీలావతి, నాయకులు దూదేకుల గుర్రప్ప, మేర్వ రఘునాథరెడ్డి, చింతకుంట శేషిరెడ్డి, గురిజాల గోపాల్‌రెడ్డి, మాధవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నంద్యాల(సిటీ): పట్టణంలో వార్డుకు పోదాం కార్యక్రమానికి ప్రజాదరణ లభిస్తుంది. గురువారం 9వ వార్డు గుడిపాటి గడ్డ, 31వ వార్డు మూలసాగరం ప్రాంతాల్లో వార్డుకు పోదాం కార్యక్రమం నిర్వహించారు.

– 9వ వార్డులో కౌన్సిలర్ దండె నాగమ్మ ఆధ్వర్యంలో వార్డుకు సంబంధించిన సంక్షేమాభివృద్ధికి సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. నాగమ్మ మాట్లాడుతూ వార్డులో నాలుగున్నరేళ్లలో సుమారుగా రూ.26.56కోట్లు లబ్ధి చేకూరిందన్నారు.



కోటపాడులో ప్రభుత్వ పనితీరుపై ప్రజలకు వివరిస్తున్న దృశ్యం



నేలంపాడులో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించిన వైఎస్సార్‌సీపీ నాయకులు

– 31వ వార్డులో కౌన్సిలర్ శేకిరెడ్డి అనురాధ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమీర్‌బాషా పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అనురాధ మాట్లాడుతూ వార్డులో రూ.22.80కోట్ల లబ్ధి చేకూరిందని, గతంలోని ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు కేవలం నాలుగున్నరేళ్లలో జరిగాయన్నారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి పాల్గొన్నారు.

జగనన్ననే మళ్లీ సీఎంగా చేసుకుందాం


నంద్యాల(అర్బన్): మండలంలోని పోలూరు గ్రామంలో పల్లెకు పోదాంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభుత్వం నుంచి చేకూరిన రూ.28.24 కోట్లకు సంబంధించిన లబ్ధిని తెలియజేసే డిస్‌ప్లే బోర్డును ఎంపీడీఓ సుగుణశ్రీ, ఈఓఆర్‌డీ మహీధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఎంపీటీసీ సబిహా బేగం, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సాయం చేసిన సీఎంను మరవొద్దు

రుద్రవరం: సంక్షేమ పథకాల ద్వారా సాయమందించిన ముఖ్యమంత్రి జగనన్నను మరవొద్దని మండల సచివాలయాల కన్వీనర్ పాణ్యం నాగేష్ ప్రజలను కోరారు. మండలంలోని శ్రీరంగాపురంలో గురువారం గ్రామ నాయకులు మధు,రమణ,పామన్న,మోహన్ తదితరులతో కలిసి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. నోడల్ అధికారి శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో గ్రామానికి ప్రత్యక్షంగా,పరోక్షంగా చేకూరిన లబ్ధిని తెలియజేసే డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అ నంతరం వారు గ్రామంలోని పలు కాలనీలకు వెళ్లి టీడీపీ మేనిఫెస్టో, వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోతో కూడిన బుక్‌లెట్ అందించి తేడా గమనించాలని ప్రజలను కోరారు. మాయ మాటలు చెప్పే టీడీపీని నమ్మవద్దని, ఇచ్చిన హామీలను నెవేర్చిన జగనన్నకు మద్దతు తెలపాలని కోరారు.

చాగలమర్రి: కాపు నేస్తం కార్పొరేషన్‌కు రూ.40 వేల కోట్లు మంజూరు చేసిన ఘనత జగనన్నదేనని జేసీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ షేక్ బాబులాల్, పార్టీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నేలంపాడు గ్రామ సచివాలయంలో ఎంపీడీఓ మహబూబ్‌దౌలా ఆధ్వర్యంలో నిర్వహించిన పల్లెకు పోదాం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ, అభివృద్ధిని వివరించే డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయా గ్రామాల్లో పార్టీ జెండాను ఎగురవేశారు. రెండు గ్రామాలకు సుమారు రూ.13.40 కోట్ల లబ్ధి చేకూరిందని వివరించారు. జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, తోడేండ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య, నాయకులు ఒంటెద్దు రఘునాథరెడ్డి, నరసింహుడు, బాషా పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సంకటహర చతుర్థి వేడుకలు



ప్రత్యేక అలంకరణలో శ్రీలక్ష్మీ గణపతి స్వామి

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని పార్కు రోడ్డులో వెలసిన శ్రీలక్ష్మీ గణపతి దేవస్థానంలో గురువారం సంకటహర చతుర్థి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయాన్నే స్వామి వారి మూల విరాట్‌కు పంచామృతాభిషేకాలు, స్నపన తిరుమంజన సేవ చేపట్టి ప్రత్యేకంగా అలంకరించి గరికతో అర్చన చేశారు. అనంతరం మహామంగళ హారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

బడి మానేసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

శిరివెళ్ల: బడి మాని వేసిన, బడికి సక్రమంగా రాని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించామని ఎంఈఓ శంకరప్రసాదు తెలిపారు. గురువారం చెన్నూరు గ్రామంలో బడి మానివేసిన ముగ్గురు బాలికలను తిరిగి బడిలో చేర్పించారు. విద్యార్థులు ఎందుకు బడికి మానివేశారో కారణాలను తెలుసుకునేందుకు తల్లిదండ్రులతో మాట్లాడుతున్నామన్నారు. అలాగే బడికి వారం రోజుల పాటు ఎందుకు రాలేదని ఆరా తీస్తున్నామన్నారు. ఎంఈఓ–2 నాగార్జునరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రోన్లతో రైతులకు ఉపయోగం

గోస్పాడు: డ్రోన్లతో రైతులు ఎన్నో ఉపయోగాలున్నాయని వ్యవసాయ విస్తరణ అధికారి బాల నరసింహుడు అన్నారు. మండలంలోని రాయపాడు గ్రామంలో గురువారం రైతులకు డ్రోన్లతో మందులు పిచికారీ చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ వీటిని వినియోగించడం వల్ల వేగవంతంగా పనిచేయడంతో పాటు ఇబ్బందులు తగ్గుతాయన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఇంటింటా సంక్షేమ వెలుగులు



నల్లవాగుపల్లెలో మహిళలకు బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే

రుద్రవరం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందడంతో ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాల వెలుగులు విరజిమ్ముతున్నాయని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నల్లవాగుపల్లెలో గురువారం గడపకు గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలు, లబ్ధి గురించి వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చామని, ఇంకా ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తేవాలని గ్రామస్తులకు సూచించారు. దీంతో స్థానికులు పలు సమస్యలను ప్రస్తావించగా వెంటనే పరిష్కరించాలని అక్కడేనున్న అధికారులకు సూచించారు. వివిధ పథకాల ద్వారా ప్రతి ఇంటికీ నాలుగున్నరేళ్లలో లక్షలాది రూపాయలను సీఎం జగనన్న అందజేశారని, పథకాలు కొనసాగాలంటే ఆయనను మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి,ఎంపీపీ బాలస్వామి, సర్పంచు మహేశ్వరి,ఉప సర్పంచు రామనాథ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ప్రసాద రెడ్డి, నాయకులు మధు, గోపాల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, మోహన్‌రెడ్డి, బ్రహ్మనందారెడ్డి, శేఖర్‌రెడ్డి, ఖాదర్, రామకృష్ణారెడ్డి, శుద్దుల కృష్ణుడు, బైరి శంకర్,మాధవ,ఎంపీడీఓ మధుసూధనరెడ్డి,ఏపీఓ ప్రతాప్ పంచాయతీ కార్యదర్శి పాములేటి ఉన్నారు.

కదిలిన టౌన్‌ప్లానింగ్ యంత్రాంగం

సాక్షి ఎఫెక్ట్

నంద్యాల(సిటీ): పట్టణంలో 'అక్రమ నిర్మాణాలకు అడ్డేదీ?' అంటూ గురువారం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు పట్టణ ప్రణాళిక విభాగంతో పాటు సర్వేయర్లు, ఇతర మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. గాంధీ చౌక్ ప్రాంతాన్ని సర్వే చేసి, అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సిబ్బంది సహకారంతో సేకరిస్తున్నామన్నారు. అలాగే గాంధీచౌక్ ప్రాంతంలో జరుగుతున్న దుకాణ నిర్మాణ పనులను నిలిపివేశారు. పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఆఫీసర్ రిజ్వానా ఉన్నారు.



సర్వే చేస్తున్న మున్సిపల్ అధికారులు

తెలంగాణలో ఓటు.. ఆంధ్రలో పాలననా?

చాగలమర్రి: తెలంగాణాలో ఓటు వేసే టీడీపీ, జనసేన నాయకులకు ఆంధ్రలో పాలించే హక్కు లేదని జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని శెట్టివీడు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పెనుగొండ రాంనారాయణరెడ్డి భార్య రాధికకు రూ.10 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముత్యాలపాడులో రూ.140 కోట్లతో చేపట్టిన 220 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంతో ప్రజలకు విద్యుత్తు సమస్యలు తొలగుతాయన్నారు. కేసీ రైతుల కోసం ఈనెల 15వ తేదీ వరకు నీటిని అందిస్తామని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని చాగలమర్రి, ఉయ్యాలవాడ,దొర్నిపాడు, శిరివెళ్ల మండలాల్లో సుమారు రూ.25కోట్లతో బీటీ, మెటల్ రోడ్లు వేయిస్తామని చెప్పారు. ఇప్పటికే పలు అభివృద్ధి పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న గంగుల ప్రభాకర్‌రెడ్డి

పిల్లల ఎదుగుదలకు ప్రణాళిక సిద్ధం చేయండి

నంద్యాల: అంగన్‌వాడీ కేంద్రాల్లో తక్కువ బరువు ఉన్న పిల్లల ఎదుగుదలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ స్త్రీ శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ సీఎస్ కార్యాలయం నుంచి స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమం ప్రభుత్వ పథకాలు, ఎస్‌డీజీ సూచికలు, పాఠశాల విద్య, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై వివిధ కార్యదర్శులతో కలిసి కలెక్టర్లు, జేసీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ చాంబర్ నుంచి జిల్లా కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులను కూడా త్వరగా పంపిణీ చేయాలన్నారు. బడి ఈడు పిల్లలందరూ పాఠశాలల్లోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని డీఈఓ సుధాకర్‌రెడ్డిని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలను వేగంగా పూర్తి చేయించాలన్నారు. పంచాయతీరాజ్ ఎస్ఈ రామ్మోహన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ శామూన్

చెత్త పన్నుపై అపోహలు వద్దు

నంద్యాల(సిటీ): చెత్త పన్నుపై ప్రజలు అపోహలు వీడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్ మాబున్నిసా కోరారు. గురువారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో కమిషనర్ రవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ షేక్ మాబున్నిసా అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ముందుగా అజెండాలోని పలు అంశాలపై కౌన్సిలర్లు తమ వ్యతిరేకతను వెలిబుచ్చారు. దీంతో కొన్ని అంశాలను వాయిదా వేసి, మరికొన్ని అంశాలను ఆమోదించారు. ముఖ్యంగా పట్టణంలో డోర్ టు డోర్ చెత్తను సేకరిస్తున్న 31 క్లాప్ ఆటోలకు మున్సిపాలిటీ నుంచి చెల్లించాల్సిన బకాయిలను ఏపీ హౌసింగ్ బోర్డు నుంచి పొందిన మొత్తాన్ని తిరిగి హౌసింగ్ బోర్డుకు జనరల్ ఫండ్ నిధుల నుంచి రూ.47.91లక్షలను చెల్లించాలనే తీర్మానాన్ని సభ దృష్టికి తీసుకొచ్చారు. అయితే చెల్లింపు మొత్తం తక్కువ మొత్తంలో ఉన్నప్పుడే కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చి ఉంటే మంచిదని వైస్ చైర్మన్ పాంషావలి, కౌన్సిలర్ మహెబూబ్‌వలి అభిప్రాయపడ్డారు. 41వ వార్డు కౌన్సిలర్ పున్నా రాజ్యలక్ష్మి, స్పందిస్తూ.. కనీస రుసుం చెల్లించడంలో ఎందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 42 మున్సిపాలిటీలలో క్లాప్ ఆటోలను వినియోగిస్తున్నారన్నారు. ఈ విధానం ద్వారా ప్రతి మున్సిపాలిటీల్లో క్లాప్ యూజర్ ఫీ బకాయిలు జనరల్ ఫండ్ నుంచి చెల్లిస్తున్నారన్నారు. పట్టణంలో తిరగని ఆటోలకు చెల్లింపులు చేయడం లేదన్నారు. పద్మావతినగర్ ప్రాంతంలో మాస్టర్ ప్లాన్ రోడ్ ప్రకారం 50 అడుగుల రోడ్డు నిర్మాణాకి 7.5 సెంట్ల స్థలాన్ని మున్సిపాలిటీకి ఇస్తే సదరు స్థలానికి సమానమైన ప్రత్యామ్నాయ స్థలాన్ని మున్సిపాలిటీ వారు స్థల యజమానులకు అందించడం ఎలా సాధ్యమవుతుందని కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్ అభ్యంతరం వ్యక్తం చేశారు. 25వ వార్డు కౌన్సిలర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ పట్టణంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది విధులు నిర్వర్తించకపోవడంతో అక్రమ కట్టడాలు, కాల్వల ఆక్రమణలు పెరిగిపోయాయన్నారు. అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు, ఎంఈఈ రమణమూర్తి, ఎంహెచ్ఓ డాక్టర్ అంకిరెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణ, డీఈఈలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాబున్నిసా

ఓటు హక్కు కలిగి ఉండాలి

ఉయ్యాలవాడ : 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులుతో పాటు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులపై ఉందని తహసీల్దార్ రవికుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్పెషల్ క్యాంపు డే కింద శని, ఆదివారాల్లో డిసెంబర్ 2,3 తేదీల్లో మండలంలోని 31 పోలింగ్ స్టేషన్ల వద్ద బీఎల్‌ఓలు నూతనంగా ఓటరు జాబితా నమోదు చేస్తారన్నారు. ఫారం-6,7,8, 6బీలను స్వీకరించి కొత్త ఓటరు నమోదు చేస్తారన్నారు. మండలంలో గత ఏడాది జనవరి 2022 నుంచి మార్చి 2023 వరకు ఫారం–7 కింద 926 మంది ఓటర్లను తొలగించామని, ఇందులో మృతి చెందిన వారు 410 మంది, డబల్ నమోదు 378, ఇతర ప్రాంతాలకు వెళ్లి స్థిరపడిన 138 మంది ఓట్లను తొలగించామని వివరించారు. అలాగే ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు ఫారం –6 కింద కొత్త ఓటర్లు 463 మంది నమోదు చేశామని చెప్పారు.

నేడు ఎయిడ్స్ అవగాహన ర్యాలీ

నంద్యాల టౌన్: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎయిడ్స్, లెప్రసీ అధికారి డాక్టర్ శాంతాబాయి గురువారం తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ పట్టణంలోని మునిసిపల్ టౌన్ హాల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించి అక్కడి నుంచి శ్రీనివాస సెంటర్ వరకు ర్యాలీ చేపడుతున్నామన్నారు.

క్రీడా నైపుణ్యాలు ప్రదర్శించండి

నంద్యాల(సిటీ): ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించాలని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి కోరారు. గురువారం స్థానిక రామకృష్ణా డిగ్రీ కళాశాలలో పోటీల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు.

సమస్యలు పరిష్కరించాలి

నంద్యాల(వ్యవసాయం): గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు ఎంపీ పోచాబ్రహ్మనందరెడ్డికి గురువారం ఆయన స్వగృహంలో వినతి పత్రం అందజేశారు. సర్కిల్ సెక్రటరీ మర్రెడ్డి మాట్లాడుతూ తమ డిమాండ్లను వచ్చే పార్లమెంటరీ సమావేశాల్లో ప్రస్తావించి తమ సమస్యలను కేంద్ర ప్రభుత్వానికి విన్నవించాలని విజ్ఞప్తి చేశారు.

విధులు సక్రమంగా నిర్వర్తించండి

రుద్రవరం: గ్రామ సచివాలయ ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక గ్రామ సచివాలయాలను గురువారం తనిఖీ చేశారు. 1వ సచివాలయంలో హాజరు పట్టిక, స్పందన ,మూవ్‌మెంట్ రిజిష్టర్‌లను తనిఖీ చేశారు.అయితే రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదని ఉద్యోగులను మందలించారు.ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరించారు. అనంతరం మండల పరిషత్ కార్యలయానికి చేరుకొని అక్కడ రికార్డులు పరిశీలించి సిబ్బందితో మాటాడారు. ఎంపీడీఓ మధుసూదన్ రెడ్డి ఉన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



మాజీ మంత్రి శిల్పా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

నంద్యాల: పట్టణంలోని ఎస్‌బీఐ కాలనీకి చెందిన 20 కుటుంబాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. గురువారం ఎమ్మెల్యే శిల్పా స్వగృహంలో మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి టీడీపీ నాయకులు హుసేన్‌బాషా, మదార్‌సా, ఇలియాస్, మహబూబ్, జహింగీర్‌కు వైఎస్సార్‌సీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ మంత్రి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి పనులు చూసి టీడీపీ నాయకులు తమ పార్టీలో చేరుతున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును జనం నమ్మడం లేదని, త్వరలో ఆ పార్టీ ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావడం ఖాయమన్నారు. టీడీపీ నాయకులు చెప్పే మోసపూరిత మాటలను ప్రజలు విశ్వసించడం లేదని, అలాగే హామీలు నెరవేర్చడంలో, సంక్షేమ పథకాలు అందజేయడం, అభివృద్ధిలో జగనన్న పాలన ఎంతో మెరుగ్గా ఉందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ విప్లవం కొనసాగుతుందన్నారు.

15 నుంచి గ్రామాల్లో 'ఆడుదాం ఆంధ్రా' పోటీలు

నంద్యాల(అర్బన్): ఈనెల 15 నుంచి 20 వరకు గ్రామాల్లో ఆడుదాం ఆంధ్రా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సుగుణశ్రీ తెలిపారు. స్థానిక కార్యాలయంలో గురువారం ఆమె మాట్లాడుతూ 15 ఏళ్లు పైబడిన బాల బాలికలకు క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలు ఉంటాయన్నారు. బాల బాలికలు అన్ని గ్రామ సచివాలయాల్లో ఈనెల 13వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. 21 నుంచి జనవరి 4వ తేదీ వరకు మండల స్థాయి, జనవరి 5 నుంచి 10 వరకు నియోజకవర్గ స్థాయి, 11 నుంచి 21వరకు జిల్లాస్థాయి, 22 నుంచి 26వరకు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు.

నూతన కమిటీ ఎన్నిక

రుద్రవరం: మండలంలోని దూదేకుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైందని సంఘం నాయకులు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో నంద్యాల జిల్లా దూదేకుల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడిగా మిట్టపల్లె దస్తగిరి, ప్రధాన కార్యదర్శిగా డి.తిరుపాలు, కోశాధికారిగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా తిరుపాలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పిల్లలను బడిలో చేర్పించాలి

నంద్యాల(న్యూటౌన్): బడి బయట ఉన్న పిల్లలందరినీ బడిలో చేర్పించే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని ఎంఈఓ బ్రహ్మంనాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని నూనెపల్లె మున్సిపల్ హైస్కూల్, కేఎస్ఎం మున్సిపల్ హైస్కూల్‌లో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.

కోలుకోలేక వ్యక్తి మృతి

దొర్నిపాడు: భాగ్యనగరం గ్రామం వద్ద ఈనెల 21 రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రత్నమాచారి, బంగారయ్యలకు తీవ్రగాయాలయ్యాయి. ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం నాగంబొట్లపాలెం గ్రామానికి చెందిన వీరు ద్విచక్ర వాహనంపై వైఎస్సార్ జిల్లా బ్రహ్మంగారి మఠం వెళ్లి ఆళ్లగడ్డ మీదుగా బనగానపల్లె మండలం యాగంటి క్షేత్రానికి వెళ్తుండగా భాగ్యగనగరం వద్ద ఆటో, ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. క్షతగాత్రులను ఒంగోలుకు తరలించగా వీరిలో బంగారయ్య (35) కోలుకోలేక గురువారం మృతి చెందాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపాల్ తెలిపారు.